REGD. NO. A. 40

9-7-54 శుక్రవారం

ESTD: 1930

# జమీన్ రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 26 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 28 |
|---|---|---|

★★ ఆంధ్ర భావ తరంగాలు ★★



ఆంధ్రహైకోర్టు ప్రారంభోత్సవ శుభసమయంలో ఆనందాతిశయంలో వున్న ప్రధాన న్యాయ మూర్తి శ్రీ కోకా సుబ్బారావు. భారతమంత్రి శ్రీ వి. వి. గిరి గారినిగూడా ఇందు చూడవచ్చు.

# భూసమస్యాపరిశీలనకు విద్యావేత్తా అధ్యక్షుడు?
# ప్రకాశంప్రభుత్వానికి భూసంస్కరణలు తెచ్చేవుద్దేశ్యంలేదా?

## మన కోర్టులు

ఆంధ్రదేశానికి ప్రత్యేక హైకోర్టు 1954 జులై 5 తేది ఏర్పడింది. అంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ పదిమాసాల తర్వాత హైకోర్టు అవతరించిందన్నమాట.

★ ఆంధ్రదేశంలో- ఒక్క శ్రీకాకుళం జిల్లాకుతప్ప- తక్కిన పదిజిల్లాలకు ఒక్కో జిల్లాకోర్టువుంది.

★ మనరాష్ట్రంలో యీనాడుజిల్లాకోర్టులు 10, సబ్‌కోర్టులు 29, మునసబుకోర్టులు 66 పనిచేస్తున్నాయి.

★ ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదటకోర్టు మచిలీపట్నంలో 1794 లో నెలకొల్పబడింది. ఇది రాష్ట్రకోర్టుగా వ్యవహరింపబడుతుండేది.

★ ఆంధ్రదేశంలో ప్రథమ న్యాయశాస్త్ర పట్టభద్రుడు శ్రీ తుమ్మలపల్లి రామారావు గారట.

★ మద్రాసుహైకోర్టులో ప్రథమ తెలుగు న్యాయమూర్తి సర్ వేపా రామేశంగారు. వీరు 1920 లో న్యాయమూర్తిగా నియమింపబడ్డారు.

★ మద్రాసు హైకోర్టులో యిప్పటివరకు 12 మంది ఆంధ్రులు న్యాయమూర్తులుగా పనిచేశారు. (1) వేపా రామేశం (2) ముత్తా వెంకటసుబ్బారావు (3) పాకాల వెంకటరమణరావు (4) బొడుగూరి సోమయ్య (5) పాకాల వెంకట రాజమన్నారు (6) వింజమూరి గోవిందాచారి (7) యాహ్యాలి సాహెబ్ (8) పత్తిపాటి సత్యనారాయణరావు (9) కోకా సుబ్బారావు (10) చింతగుంట రాఘవరావు (11) పలగాని చంద్రారెడ్డి (12) కొండగుంట ఉమామహేశ్వరం.

★ మద్రాసు హైకోర్టుకు ప్రథమ భారతీయ ప్రధానన్యాయమూర్తిగా నియుక్తుడైనవ్యక్తి ఆంధ్రుడు - శ్రీ పాకాల వెంకట రాజమన్నారుగారు.

★ 1954 జులై 5 తేది గుంటూరులో ఆంధ్రహైకోర్టు శ్రీ కోకా సుబ్బారావుగారు ప్రధానన్యాయమూర్తిగా, శ్రీ పలగాని చంద్రారెడ్డి, కొండగుంట ఉమామహేశ్వరంగారలు న్యాయమూర్తులుగా ఏర్పడింది.

పాలుబోక పాయిలో నీర్లుపోసిందట- లాగడ ఒక యిల్లాలు. అట్లావుంది. భూసంస్కరణలకు ఆంధ్ర మంత్రివర్గం శ్రీ లక్కరాజు సుబ్బారావు కమిటీని నియమించడం!

విద్యావిషయాలలో ప్రముఖుడైన స్వామివారి డాక్టర్ లక్కరాజు సుబ్బారావుగారు అధ్యక్షుడుగా, పార్లమెంటు సభ్యుడు బి. యస్. మూర్తి, శాసనసభ్యులు కె. నాగభూషణం, రొక్కం లక్ష్మీనరసింహందొర, మైసూరు రిసెర్చి వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ పి. హెచ్. రామిరెడ్డి, మంత్రిరాజ్యసమితిలో పనిచేస్తున్న డాక్టర్ వి. వి. గాయన్న గారలతో భూసంస్కరణలనుగూర్చి పరిశీలించి నివేదిక సమర్పించుటకు ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ ఆరు మాసాలలోగా నివేదిక సమర్పించాలని ఆదేశింపబడింది.

కాని కమిటీ అధ్యక్షుణ్ణీ, సభ్యులనుచూస్తే, ప్రభుత్వం వీరిలో ఏ ప్రత్యేక లక్షణాన్ని చూచి నియమించిందా అనేది బోధపడడంలేదు. ఇందులో భూమితో సంబంధమున్నవారుగాని, భూసమస్యలు తెలిసినవారుగాని లేరనేది వేరుగా చెప్పనక్కరలేదు. ఒకరు విద్యావేత్త, ఒకరు ఇజాందారు, మరొకరు విశ్రాంతి తీసుకున్న పరాయిరాష్ట్రం వుద్యోగి.. వ్యవసాయ కూలీలలో పనిచేసిన ఒక్క బి. యస్. మూర్తి గారిని మినహాయిస్తే, తక్కినవారందరూ యీ సమస్యతో సంబంధంలేనివారే! ఇలాంటి వారితో ఏర్పాటుచేసిన ప్రభుత్వానికి అసలు భూసంస్కరణలు తీసుకరావాలనే సంకల్పముందా అనేది సందేహించవలసి వస్తున్నది. భూసమస్యలు, వ్యవసాయ విషయాలు సమగ్రంగా తెలిసినవ్యక్తులు కొల్లలుగాగల ఆంధ్రదేశంలో, యిలాంటివారితో కమిటీ ఏర్పాటుచేయడం కేవలం మంత్రివర్గ సంకుచితత్వాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది.

రైతు వుద్యమాలకు, వ్యవసాయ కూలీ వుద్యమాలకు ఆంధ్రదేశం ముందంజవేసింది. భూసంస్కరణల నినాదం ప్రప్రథమంగా భారతదేశంలో బయలుదేరింది ఆంధ్రదేశంలో. జమీందారీల రద్దుకై వుద్యమం జరిగింది ఆంధ్రరాష్ట్రంలో, అలాంటి రాష్ట్రంలో యీ వుద్యమాలకు సంబంధించినవారితో గాని, యీ సమస్యలు క్షుణ్ణంగా తెలిసినవారితోగాని కమిటీని



దారి తెన్నూలేని ప్రభుత్వం వుంది
ఏమి సాధించడానికిస్వామి!

నియమించకుండా, వ్యవసాయమంటే ఏమిటో తెలియని పట్టణవాసులతో ఏర్పాటుచేయడం కేవలం అన్యాయం.

వ్యవసాయ సంస్కరణలంటే కేవలం అభ్యుదయవాదులతోనే కాదు, ఆ సమస్యతో సంబంధమున్న అన్ని వర్గాలకు అలాంటి కమిటీలో ప్రాతినిధ్యముండాల. అంటే పెద్ద రైతులకు, చిన్న రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రాతినిధ్యముండాలన్న మాట. కాని ఆంధ్రమంత్రివర్గం యీ కమిటీ నియామకంలో యీ సాధారణ సాంప్రదాయాన్నికూడా పాటించినట్లు లేదు. అసలు యీ సమస్యను వెనుకకు నెట్టి వేయాలనే తలంపు వుంటేనే యిలాంటి కమిటీలను వేస్తుంది. ఆంధ్ర ప్రభుత్వం నియమించే కమిటీలపై ప్రజలకు ఎప్పుడో విశ్వాసంపోయింది. రామమూర్తి కమిటీ వ్యవహారాలు పరిశీలించిన తరువాత బుద్ధియుంటేవ్వరూ ప్రభుత్వ కమిటీలకు విలువివ్వరు.

మద్రాసు ప్రభుత్వంచే నియమింపబడ్డ కుమారప్ప కాంగ్రెసు కమిటీరిపోర్టు అక్కడ వుంది. అందులో ముందు, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడిచే నియమింపబడి, తయారుచేయబడి, అధ్యయనం కూడా ప్రశంసలు పొందిన కుమారప్ప కమిటీ రిపోర్టు అక్కడవుంది. ఇటీవల పంచవర్ష ప్రణాళికలో రూపొందించబడిన భూసంస్కరణల విధానమెంతైనా వుంది. ఇవన్నీ దుమ్ము పట్టివుంటే, ఆ దుమ్ము దులిపే దిక్కులేదుగాని, కొత్తగా మరొక కమిటీ!

అసలు ఎక్కడో మంత్రిరాజ్యసమితిలో పనిచేస్తున్న గాయన్న గారిని, ఆంధ్రదేశం గూర్చి ఏమీయనట్లు, ఆరు నెలలలో తయారుచేయాలనే కమిటీకి, రెండు సంవత్సరాల పాటు మీద తీసుకరావలసిన అవసరమేమి వచ్చిందో దురూహ్యం. ఈ వుద్యోగి నియామకంపై మంత్రివర్గంలో సంజీవరెడ్డి, ప్రకాశంగారి మధ్య తగాదావచ్చిందని పత్రికలవలన తెలిసింది.

ఎవరో కొందరికి ప్రత్యేకంగా వుద్యోగాలివ్వటానికి, కమిటీలు నియమించడానికి

● [illegible]-వ పేజీలో

విద్యార్థి కల్పతరువు
ఆంధ్రభాషా విషయ సర్వస్వము వెల రు 6-8-0
ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అన్నివిధముల ఉపయోగపడు నిఘంటువు
వేంకట్రామా & కో
(హెడ్డాఫీసు-విజయవాడ)
బ్రాంచి: ట్రంకురోడ్డు-నెల్లూరు

సకాలంలో లభించని న్యాయంవలెనే,

అధికవ్యయంతో చేకూరే న్యాయంలోకూడా

# వాస్తవిక న్యాయం శూన్యమౌతుంది!

ఆంధ్రి హైకోర్టు స్థాపన సందర్భంలో గుంటూరు పట్టణమంతా గత వారంరోజుల నుండి పండుగవేడిగా కళకళ లాడుతున్నది. ఈ వేసవి కాలంలో సాయంత్రిపు గాలి ప్రశాంతంగా చల్లచల్లని సన్నని చినుకులు పడుతున్నాయి. ఆ వర్షం ... ఆహ్లాదకరంగా ... దీంతో బల్లపరుపు ప్రాంతంనుండి ... వేసవి రెండులక్షలయినా ... దాదాపు 60 మైలదూరంలో ... ... ... ఈ చల్లని వాతావరణం గుంటూరులో ... ఎప్పుడూ లేని అపూర్వమనిపించింది. ఈ ఉత్సవ సందర్భంలో గుంటూరు పట్టణంలోని



భారత న్యాయశాఖా మంత్రి

శ్రీ కైలాసనాథ కట్జూ

## శ్రీ ప్రకాశం

ఆంధ్ర ... ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తూ శ్రీ ప్రకాశంపంతులుగారిలా అన్నారు "గుంటూరు నగరం అన్ని పుణ్యమూలక కేంద్రస్థానం ఇక్కడనుండి ప్రజలు ... తెలుగువారు ఎంతోకాలం పట్టుదలతో ... తెలుగువారు చాలా ప్రముఖపాత్రను వహించారు. తెలుగువారి అన్నిరంగాల్లో కీర్తి ప్రతిష్టలు ... ఆ కీర్తి ప్రతిష్టల ఫలితమే యీనాటి ఆంధ్రరాష్ట్రం - యీ హైకోర్టున్నూ".

## శ్రీ కట్జూ

"... ... ... ఉన్నత ... న్యాయ ... వివిధ ... రంగ ... ఉంది గాంధీ ప్రతినిధీకం తప్పక ...



న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరం

# చల్లనివాతావరణంలో గుంటూరులో హైకోర్టు స్థాపనోత్సవం

కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, మునిసిపల్ కార్యాలయాలు, మొదలైన భవనాల నన్నింటినీ, విద్యుద్దీప మాలికలతో అలంకరించారు, హైకోర్టు భవనం చిత్రపటాల కన్నుల పండువుగా తయారైంది.



న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి

విశ్వనాథం, సంజీవయ్య (ఆంధ్రమంత్రులు); సి. సుబ్రమణ్యం (మద్రాసు లా మంత్రి), ఏ. జి. రామచంద్రరావు (మైసూరు లామంత్రి), వి. వి. గిరి (కేంద్రమంత్రి), న్యాయమూర్తులు రాజమన్నారు, సుబ్బారావు, చంద్రారెడ్డి, ఉమామహేశ్వరం, ఆర్. సోమశేఖరరావు (నాగపూర్ హైకోర్టుజడ్జి), కోషీ (తిరువాన్కూరు హైకోర్టుజడ్జి), మాజీ న్యాయమూర్తులు పాకాల వెంకటరమణారావు, ప్రత్తిపాటి సత్యనారాయణ, బి. సోమయ్య మొదలైనవారు వచ్చారు. మద్రాసు అడ్వకేటు జనరల్ శ్రీ వి. కె. తిరువెంకటాచారి, మాజీ అడ్వకేటు జనరలు కె. రాజయ్యర్, సింగపూర్ క్లబ్ వాలా జాన్ మొదలైనవారంతా కూడా హాజరయ్యారు.

## ప్రెసిడెంటు ప్రకటన

ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టును గుంటూరులో ఏర్పరచాలని ఆంధ్ర శాసనసభ చేసిన తీర్మానం మేరకు ఈ ఆంధ్ర హైకోర్టును స్థాపిస్తున్నట్లున్నూ, ఆంధ్ర హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులను నియమిస్తున్నట్లున్నూ, ఆంధ్రగవర్నరు త్రివేది, రాష్ట్రపతి

## శ్రీ తూవాటి గాంధీచౌదరి

బి. ఏ., ఎల్‌ఎల్. బి.,

అడ్వొకేటు, గుంటూరు


టును ఏర్పాటుచేసి భావిస్తున్నారు. న్యాయశాస్త్రపారంగతులైన ఆంధ్ర న్యాయమూర్తులు న్యాయస్థానాలలో వ్యయప్రయాసలను ఏవిధముగానైనా సాధ్యమైనంతవరకు తగ్గించడమనే విషయాన్ని శ్రద్ధగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాను. సకాలంలో లభించని న్యాయం మాదిరిగా, అపరిమిత ధనవ్యయంతో చేకూర్చే న్యాయంలోకూడా వాస్తవమైన న్యాయం శూన్యమౌతుందనే చెప్పవలసివుంటుంది.

న్యాయ ప్రాప్తికి అమితధనం ఖర్చుపెట్టాలనడం తప్పుకుండా విమర్శించదగినదే!"

## శ్రీ రాజమన్నారు

శ్రీ రాజమన్నారుగారు ప్రసంగిస్తూ, మద్రాసు ప్రధాన న్యాయమూర్తి ఆంధ్ర ప్రధాన న్యాయమూర్తి బంధువులైనందువల్ల, ఈవుభయుల సౌంగన్యాలు, ఉభయ రాష్ట్రాల సంబంధ బాంధవ్యాలకు చిహ్నంగా వుండగలవన్నారు. ఈ హైకోర్టు అవతరణతో నేడు ఆంధ్రరాష్ట్రం సంపూర్ణత్వం పొందిందన్నారు. ఈ వుత్సవాన్ని జరిపించుటకు ఆచార్యవినోబా

● 8 వ పేజీలో

కామినియా నూనె

[రిజిస్టర్డు]

చాలకాలంగా మీకు ప్రియమైనది.

వెంట్రుకలు రాలుటను ఆపి బాగుగ పెంచును. వెంట్రుకల మొదళ్లమీద పనిచేసి వానిని ఆరోగ్యవంతముగా - నల్లగా ఉంచును మెదడును చల్లగానుండి చేయును.

* * *

రెండు అణాల పోస్టుస్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.

ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,

285, Jumma Masjid - P. O. Box 2082, BOMBAY-2.

Distributors for And... State :- Messrs. Vijaya Agencies,

Nand... Street, Vijayawada. 1-


# రాష్ట్రానికి సంపూర్ణత్వం

## ఉత్సవప్రారంభం

త్రిమూర్తుల్లాంటి ముగ్గురు బ్రాహ్మల వేద పఠనంతో వుత్సవం ప్రారంభమైంది. వుత్సవం జరుగుచున్నంతసేపు కొంచం పెద్దజల్లు పడుతూనేవున్నది. హైకోర్టు ఆవరణమంతా గోడుగుల మయమైపోయింది. ప్రభుత్వంవారు హైకోర్టు ముందుభాగంలో వేసిన పెద్ద పందిరిని, తోరణాలతోను, అరటిచెట్లతోను, జెండాలతోను అందంగా అలంకరించారు. పందిరిలో దాదాపు వెయ్యిమందికి పైగా ఆసీనులయ్యారు. కుమారి పి. వి. సుబ్బులక్ష్మి వందేమాతరం గేయం శ్రావ్యంగా పాడింది.

## పెద్దలు

వేదికపైనమాత్రం పెద్దలంతా ఆసీనులయ్యారు. అందులో ముఖ్యులు:- గవర్నరు, గవర్నరుసతి, గవర్నరు కుమార్తె, ప్రకాశం, సంజీవరెడ్డి,

రాజేంద్రప్రసాదులు జారీచేసిన ప్రకటనలను శ్రీ పుల్లారెడ్డిగారు చదివారు.

## ప్రమాణ స్వీకారం

తరువాత గవర్నరు త్రివేది ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, న్యాయమూర్తి పులగాని చంద్రారెడ్డి, న్యాయమూర్తి కొండగుంట వుమామహేశ్వరంగార్లచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

## కట్జూ పలుకులు

తరువాత గవర్నరు చందూలాల్ త్రివేది ప్రకాశంపంతులుగారిని "ఆంధ్రకేసరి" అని సంబోధిస్తూ "కట్జూ పంతులు"గారిని ప్రారంభోత్సవానికి ఆహ్వానించవలసినదిగా శ్రీ ప్రకాశం గారిని కోరేసరికి సభవారంతా మిన్నుముట్టేటట్లు హర్షధ్వానాలు చేశారు.

